క్లుప్తంగా

వ్యాసరచన పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



బీబీపేట: జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన పక్షోత్సవాల్లో భాగంగా బీబీపేట జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఆరోగ్య శాఖ అధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ భానుప్రియ, హెల్త్ అసిస్టెంట్ హరిప్రసాద్, ల్యాబ్ టెక్నీషియన్ సుమన్, డీపీఎంవో రాధకిషన్ పాల్గొన్నారు.

ఫర్నిచర్ సమకూరుస్తాం

రాజంపేట: మండలంలోని కొండాపూర్ గ్రంథాలయానికి ఫర్నిచర్‌తో పాటు అవసరమైన పుస్తకాలు తెప్పించేందుకు కృషి చేస్తానని అదనపు కలెక్టర్ వెంకటేష్ ధోత్రే హామీ ఇచ్చారు. మంగళవారం ఆయన గ్రంథాలయాన్ని తనిఖీ చేశారు. సమస్యలపై సర్పంచ్ స్వాతి, జెడ్పీటీసీ కొండ హన్మండ్లు ఆయనకు వినతిపత్రం అందజేశారు. ఉప సర్పంచ్ సాయిరెడ్డి, గ్రంథాలయ చైర్మన్ సంతోష్, ఎంపీడీవో బాలకిషన్, ఎంపీవో రఘురాం, పంచాయతీ కార్యదర్శి శ్రీజ తదితరులు పాల్గొన్నారు.

స్థలాలు ఇప్పించండయ్యా!



నాగిరెడ్డిపేట: ఇళ్లు లేక ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కనీసం ఇళ్ల స్థలాలైనా ఇప్పించండి అని మండలంలోని మాల్తుమ్మెద గ్రామానికి చెందిన పలువురు బీడీ కార్మికులు ఎమ్మెల్యే సురేందర్‌ను కోరారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేను బీడీ కార్మికులు కలిసి సమస్యను విన్నవించారు.

వేధింపులు ఆపాలి



బాన్సువాడ టౌన్: కార్మికులపై వేధింపులు ఆపాలని డిమాండ్ చేస్తూ ఆర్టీసీ కార్మికులు మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. ఆర్టీసీ జేఏసీ నాయకులు నాగరాజు మట్లాడుతూ ఆర్టీసీ బస్సులు పెంచేందుకు అధిక నిధులు కేటాయించాలని, పెంచిన పని భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. జేఏసీ నాయకులు మల్లన్న, ఇందిర, గీత పాల్గొన్నారు.

'అగ్నివీర్'కు ఎంపిక



బాన్సువాడ రూరల్: మండలంలోని శ్రీరాం నారాయణ ఖేడియా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఏ ద్వితీయ సంవత్సరం చదువుతున్న దాసరి వినోద్‌కుమార్ అగ్నివీర్‌కు ఎంపికయ్యాడు. కళాశాల ప్రిన్సిపల్ గంగాధర్ అధ్యాపకులతో కలిసి వినోద్‌కుమార్‌ను సన్మానించారు. అధ్యాపకులు వెంకట్రావ్, శంకర్‌రావు, విఠల్, రమాదేవి, రాథోడ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మత్తారాలను ఎస్టీ జాబితాలో చేర్చాలి



పెద్దకొడప్‌గల్: మత్తారా(కాయితి) లంబాడాలను ఎస్టీ జాబితాలో కలపాలని జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్ సింధేను మంగళవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మండలంలోని పలు తండాలకు చెందిన వారు కలిసి వినతి పత్రం అందజేశారు. కాయితి లాంబడలను ఎస్టీ జాబితాలో చేరుస్తామని ఎన్నికల సందర్భంగా సీఎం కేసీఆర్ హామీ ఇచ్చిన విషయాన్ని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. సర్పంచ్ నానక్, మదన్ మాజీ సర్పంచ్ బన్సీలాల్, జాలం సింగ్ పాల్గొన్నారు.

వడ్డెరబంధును అమలు చేయాలి

భిక్కనూరు: వడ్డెర కులస్థులను ఆర్థికంగా ఎదిగేందుకు వడ్డెరబంధు పథకాన్ని అమలు చేయాలని వడ్డెర సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సూరరాజు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం భిక్కనూరులో ఏర్పాటు చేసిన వడ్డెర కుల వృత్తిదారుల సంఘం సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడుతూ వడ్డెర సొసైటీల బలోపేతానికి బడ్జెట్‌లో అవసరమైన నిధులు కేటాయించక పోవడం శోచనీయం అన్నారు. కార్యక్రమంలో వడ్డెర సంఘం మండల అధ్యక్షుడు కొమ్మరాజుల శ్రీనివాస్, ప్రతినిధులు ఐలయ్య, ఆనంద్, అనిల్, స్వామి కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

మద్దతు ధర సరే.. కొనేదెప్పుడో?

- ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లేక రంగంలోకి దళారులు
- ఆందోళనలో శనగ రైతులు



మద్నూర్ శివారులో శనగపంటను కోస్తున్న రైతులు

మద్నూర్: అసలే దిగుబడి అంతంతమాత్రం. దీనికి తోడు మార్కెట్‌లో శనగ పంటకు ధర లేక రైతన్నలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎకరాకు పది క్వింటాళ్ల దిగుబడి రావాల్సిన శనగ 4 నుంచి 5 క్వింటాళ్లకు మించి రావడం లేదు. శనగకు మద్దతు ధర క్వింటాల్‌కు రూ.5,350 ప్రకటించినా ప్రభుత్వం మాత్రం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదు. దీంతో దళారులు తక్కువ ధరకు అడుగుతున్నారు. క్వింటాల్‌కు రూ. 4,400 నుంచి 4,600 వరకు దళారులు కొనుగోలు చేస్తున్నారు. జిల్లాలో ఈ సారి 86 వేల ఎకరాల్లో శనగ పంటను సాగు చేశారు. వానకాలం వేసిన పంట అ ధిక వర్షాల కారణంగా పూర్తిగా నష్టపోయిన రైతు లు కనీసం రబీలో సాగైన పంట ఆదుకుంటుందని రైతులు ఎదురు చూశారు. మొదట్లో బాగు న్నప్పటికీ వాతవరణంలో మార్పుల కారణంగా శనగ పూత రాలిపోయింది. దీంతో దిగుబడి సగానికి పడిపోయింది. ప్రభుత్వం స్పందించి శనగ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని రైతులు కోరుతున్నారు.

ప్రభుత్వం కొనుగోలు చేయాలి



శనగ పంటకు కనీస మద్దతు ధర దక్కడం లేదు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయని కారణంగా దళారులు తక్కువ ధరకు అడుగుతున్నారు. ప్రభుత్వం శనగను కొనుగోలు చేయాలి.

–పత్తివార్ శంకర్, రైతు, మద్నూర్

అధికారులకు నివేదించాం



కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని శనగ రైతులు అడుగుతున్నారు. ఇదే విషయమై అధికారులకు నివేదించాం. ఈసారి పంట దిగుబడి తగ్గింది.

–రాజు, ఏవో, మద్నూర్

పెండింగ్ జీతాలు చెల్లించాలి



ధర్నా చేస్తున్న మున్సిపల్ కార్మికులు

కామారెడ్డి టౌన్: మున్సిపల్ కార్మికులకు పెండింగ్ జీతాలు చెల్లించడంతో పాటు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ, తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కందారపు రాజనర్సు మాట్లాడుతూ మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కమిషనర్ దేవేందర్‌కు వినతిపత్రం అందజేశారు. సీఐటీయూ జిల్లా కన్వీనర్ చంద్రశేఖర్, నాయకులు మహబూబ్, దీపక్, మధు, వీరయ్య, దీవెన, శివరాజవ్వ, రాజవ్వ, ఎర్రోళ్ల నర్సవ్వ, గంగవ్వ, రంజిత్ పాల్గొన్నారు.

అమ్మలా సేవలు అందించాలి



మాట్లాడుతున్న సీడీపీవో కళావతి

నిజాంసాగర్(జుక్కల్): అంగన్‌వాడి కేంద్రాల్లోని చిన్నారులకు ఆయాలు అమ్మలా సేవలు అందించాలని బాన్సువాడ ఐసీడీఎస్ సీడీపీవో కళావతి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలో అంగన్‌వాడి కేంద్రాల ఆయాల విధుల నిర్వహణపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం ఆమె మాట్లాడుతూ మూడేళ్ల పిల్లలు తల్లిదండ్రులను వదిలి అంగన్‌వాడి కేంద్రాలకు రావడం అదృష్టంగా భావించాలన్నారు. చిన్న పిల్లలకు కేంద్రాల్లో పౌష్టిక ఆహారం తినిపించాలని, వారి ఆరోగ్యంపై ఆయాలు, టీచర్లు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో బాన్సువాడ, బీర్కూర్, నిజాంసాగర్ మండలాల అంగన్‌వాడీ సూపర్ వైజర్లు లక్ష్మి, రాజేశ్వరి, వాణి, సౌజన్య, శహనబేగం తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘాలను బలోపేతం చేయాలి



మాట్లాడుతున్న ఏపీడీ మురళీకృష్ణ

లింగంపేట: మహిళా సంఘాలను బలోపేతం చేయాలని ఏపీడీ మురళీకృష్ణ సూచించారు. మంగళవారం ఆయన స్థానిక ఐకేపీ కేంద్రంలో సదాశివనగర్, గాంధారి, నాగిరెడ్డిపేట, ఎల్లారెడ్డి, తాడ్వాయి, లింగంపేట మండలాలకు చెందిన వారితో సమావేశం నిర్వహించారు. పేదలకు జీవనోపాధి, బ్యాంకు రుణాల లక్ష్యం పూర్తి, మొండి బకాయిలు వసూలు, శ్రీనిధి రుణాల లక్ష్యం పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో డీపీఎం రవీందర్ రావు, రమేశ్‌బాబు, వకుళ, సుధాకర్, రాజేందర్, వివిధ మండలాలకు చెందిన ఏపీఎంలు రాజిరెడ్డి, గంగరాజం, రవీందర్, ప్రసన్నరాణి, జగదీష్, శ్రీనిధి ఆర్ఎం శ్రీనివాస్, మేనేజర్ కిరణ్, శ్రీనివాస్, డిఎంజిలు సంగమేశ్వర్, రామచంద్రగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పోటీ పరీక్షలకు సన్నద్ధం కావాలి



మాట్లాడుతున్న ఆర్‌బీఐ కౌన్సిలర్ కృష్ణ

ఎల్లారెడ్డి: విద్యార్థులు పోటీ పరీక్షలకు సన్నద్ధం కావాలని ఆర్బీఐ కౌన్సిలర్ మన్నె కృష్ణ సూచించారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఎస్‌బీఐ పోటీ పరీక్షలకు సంబంధించి ఆయన అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రవీణ్‌కుమార్, ఎస్‌బీఐ మేనేజర్ శ్రీనివాసన్ తదితరులు పాల్గొన్నారు.

తపాలా సేవలు సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న తపాలాశాఖ సూపరింటెండెంట్

నిజాంసాగర్(జుక్కల్): తపాలాశాఖ ద్వారా అమలు చేస్తున్న పథకాలను ప్రతి ఒక్క రు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సీనియర్ సూపరింటెండెంట్ ఉమా మహేశ్వర్ సూచించారు. మంగళవారం జుక్కల్ మండల కేంద్రంలోని తపాలా కార్యాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. ఆర్డీ, సుకన్య సంవృద్ధి యోజన పథకాలను వినియోగించుకోవాలన్నారు. ఆయన వెంట డివిజన్ ఇన్‌స్పెక్టర్ వేణు, ఎస్‌పీఎం షకీల్, బీపీఎంలు బస్వరాజ్, బీమ్ రావ్ తదితరులు ఉన్నారు.

సేవాలాల్ జయంతికి సెలవు ప్రకటించాలి



ఆర్డీవోకి వినతిపత్రం ఇస్తున్న బంజారా నేతలు

ఎల్లారెడ్డి/నిజాంసాగర్: సేవాలాల్ జయంతి సందర్భంగా 15న ప్రభుత్వం సెలవు ప్రకటించాలని కోరుతూ బంజారా సంఘం నాయకులు మంగళవారం ఎల్లారెడ్డి ఆర్డీవో శ్రీనునాయక్, అదేవిధంగా లంబాడ ఐక్యవేదిక నాయకులు నిజాంసాగర్ తహసీల్దార్ నారాయణకు కు వినతిపత్రాన్ని అందించారు. కార్యక్రమంలో నాయకులు లింబేష్, గోవింద్, సాయిరాం, వినయ్‌కుమార్, శ్రీకాంత్, సిద్దార్థ్, భరత్, సచిన్, గోపాల్, సునిల్, వినోద్ పాల్గొన్నారు.

సమ్మెకు అనుమతించండి



డాక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఏఎన్‌ఎమ్‌లు

నిజాంసాగర్: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 9న నిర్వహించనున్న సమ్మెకు అనుమతించాలని కోరుతూ రెండవ ఏఎన్ఎమ్‌లు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రోహిత్‌కు వినతి పత్రం అందజేశారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకే సమ్మెలో చేస్తున్నట్లు పేర్కొన్నారు. 16 ఏళ్లుగా పని చేస్తున్నా సమాన పనికి సమాన వేతనం కల్పించలేదన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు సునిత, పుష్ప, సుజాత, సునిత, సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేయాలి



డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీఐటీయూ నాయకులు

కామారెడ్డి టౌన్: అర్హులకు డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కన్వీనర్ చంద్రశేకర్, నాయకులు రాజనర్సు, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

కళాశాల స్వయం ప్రతిపత్తికి కృషి



శాస్త్రవేత్త ఎల్లారెడ్డిని సన్మానిస్తున్న సిబ్బంది

కామారెడ్డి అర్బన్: కామారెడ్డి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల స్వయం ప్రతిపత్తికి కృషి చేస్తానని కళాశాల పూర్వ విద్యార్థి, శాస్త్రవేత్త పైడి ఎల్లారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన కళాశాలను సందర్శించిన సందర్భంగా ప్రిన్సిపాల్ కిష్టయ్య సన్మానించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ చంద్రకాంత్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు ప్రతిభా పరీక్ష



మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

కామారెడ్డి టౌన్: పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు 12న ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రతిభా పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ముదాం అరుణ్ కుమార్ తెలిపారు. మంగళవారం కామారెడ్డిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసేందుకే పరీక్ష నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. మొదటి ర్యాంకు సాధించిన వారికి రూ.5 వేలు, రెండు, మూడు ర్యాంకర్లకు రూ. 2,500 చొప్పున నగదు బహుమతి అందజేస్తామన్నారు. పది ర్యాంకుల్లోపు సాధించిన విద్యార్థులకు ఇతర బహుమతులు ఇస్తామన్నారు. కామారెడ్డిలోని శ్రీ సాందీపని జూనియర్ కళాశాల, శ్రీ ఆర్యభట్ట జూనియర్ కళాశాలలో పరీక్ష నిర్వహించనున్నట్లు వెల్లడించారు. వివరాలకు 9949054929, 8790391518 నంబర్లలో సంప్రదించాలని కోరారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు అల్తాఫ్, నాయకులు అవినాష్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

జింక్ లోపంతో మొగి పురుగు ఉధృతి



వరిని పరిశీలిస్తున్న ఏడీఏ నూతన్ కుమార్

నిజాంసాగర్(జుక్కల్): వరి పంట పొలాల్లో జింక్ లోపం కారణంగా మొగి పురుగు ఉధృతి అధికంగా ఉందని వ్యవసాయశాఖ ఏడీఏ నూతన్‌కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని తున్కిపల్లిలో వరి పంట పొలాలను పరిశీలించారు. మొగి పురుగు నివారణకు క్లోరిపైరిపాస్ మందును పిచికారి చేయాలని సూచించారు. ఆయన వెంట క్లస్టర్ ఏఈవో మధుసూదన్ ఉన్నారు.

పిట్లం: మండలంలోని చిన్నకొడపగల్ గ్రామంలో పంటల సాగుపై వ్యవసాయ విస్తరణ అధికారి సురేష్ రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం సర్పంచ్ కవితరెడ్డి చైతుల రైతుబంధు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

పరీక్షలకు సన్నద్ధం కావాలి



గదులను పరిశీలిస్తున్న నోడల్ అధికారి సలీం

నస్రుల్లాబాద్(బీర్కూర్): పరీక్షలకు సన్నద్ధం కావాలని ఇంటర్ నోడల్ అధికారి షేక్ సలీం విద్యార్థులకు సూచించారు. మండల కేంద్రమైన బీర్కూర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంగళవారం ఆయన అకస్మిక తనిఖీ చేశారు.

ఆయిల్‌పాం సాగుతో రైతులకు లాభాలు



మాట్లాడుతున్న సొసైటీ చైర్మన్ నర్సింలు

ఎల్లారెడ్డిరూరల్: ఆయిల్ పాం పంటను సాగు చేసి లాభాలను ఆర్జించాలని ఎల్లారెడ్డి సొసైటీ చైర్మెన్ ఏగుల నర్సింలు అన్నారు. మంగళవారం మండలంలోని మీసానిపల్లిలో నిర్వహించిన రైతుల శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ అధికారులు సూచించిన విధంగా పంటలను సాగు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈవోలు ముఖీద్, రాజాగౌడ్ పాల్గొన్నారు.

రమాబాయి అంబేడ్కర్‌కు నివాళి



బోర్లంలో రమాబాయి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న విద్యార్థులు

బాన్సువాడ రూరల్: మండలంలోని బోర్లం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సతీమణి రమాబాయి జయంతి సందర్భంగా అంబేడ్కర్ అవార్డు గ్రహీత సంతోష్ విద్యార్థులతో కలిసి ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమాబాయి జీవిత చరిత్రను వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రజనీకాంత్, స్వప్న, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

బాన్సువాడ టౌన్: రమాబాయి అంబేడ్కర్ జయంతి కార్యక్రమాన్ని మంగళవారం బాన్సువాడలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అయ్యాల సంతోష్, సభ్యులు లఖ్య, వసంత్, చంద్రశేఖర్, అంబర్‌సింగ్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

కాలభైరవుడికి సింధూర పూజలు



రామారెడ్డి: ఇసన్నపల్లి (రామారెడ్డి) శ్రీకాలభైరవుడి ఆలయంలో మంగళవారం సింధూర పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. కాలభైరవుడి మూల విరాట్‌కు జలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఆలయ పునరుద్ధరణ కమిటీ చైర్మన్ బేజుగం మాలతి, ఈవో ప్రభు, అర్చకులు శ్రీనివాసశర్మ, వంశీకృష్ణశర్మ, ధర్మకర్తలు లింగపురం రాజయ్య, రాజేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

వైభవంగా రేణుకా ఎల్లమ్మ కల్యాణం

భిక్కనూరు: మండల కేంద్రంలోని రేణుకాదేవి ఎల్లమ్మ ఆలయం 47వ వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రేణుకా ఎల్లమ్మదేవి, జమదగ్నిల కల్యాణంను వైభవంగా నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలతో పాటు హైదారాబాద్ , మెదక్ జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. భక్తులు అమ్మవారికి ఒడిబియ్యం, కానుకలు సమర్పించారు. హైకోర్టు న్యాయవాది పెద్దబచ్చగారి రాంరెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.

బోనాల ఊరేగింపు

దోమకొండ: మండలంలోని ముత్యంపేట గ్రామంలో మంగళవారం ఎల్లమ్మకు బోనాల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. బుధవారం తిరుగుబోనాలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు ఎర్రోల్ల రామాగౌడ్, ప్రతినిధులు సంజీవ్‌గౌడ్, శ్రీనివాస్ గౌడ్, నారాగౌడ్, ముత్తాగౌడ్, మురళీ, స్వామిగౌడ్, నిఖిల్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, మహేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే జాజాల సురేందర్..

గాంధారి: మండల పరిధిలోని మాదవ్‌పల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించిన హనుమాన్ మందిర్ ఆలయ వార్షికోత్సవంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయనతో పాటు జెడ్పీటీసీ సభ్యుడు శంకర్ నాయక్, సింగిల్ విండో చైర్మన్ సాయికుమార్ తదితరులు ఉన్నారు.

9 నుంచి శివరాత్రి వేడుకలు

కామారెడ్డి అర్బన్: మహాశివరాత్రి సందర్భంగా జిల్లాలోని పలు మండలాల్లో 9వ తేదీ నుంచి శివరాత్రి వేడుకలు నిర్వహించనున్నట్లు ప్రజాపిత బ్రహ్మకుమారీలు, ఈశ్వరీయ విశ్వవిద్యాలయం కామారెడ్డి, నిజామాబాద్, నిర్మల్ జిల్లాల ఇన్‌చార్జి జయదీది తెలిపారు.

సంక్షిప్తం..

పారిశుధ్య పనులు చేపట్టాలి

పిట్లం: పారిశుధ్య పనులు సక్రమంగా చేపట్టాలని మండల పంచాయితీ అధికారి బ్రహ్మం కార్యదర్శులకు సూచించారు. మంగళవారం ఆయన రాంపూర్‌లో పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలించారు. ఆయన వెంట పంచాయితీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, కారోబార్ కృష్ణ ఉన్నారు.

డిగ్రీ ప్రవేశాలకు గడువు పొడగింపు

సదాశివనగర్: సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తు గడువు 11 వరకు పొడిగించినట్లు ప్రిన్సిపాల్ రాధిక తెలిపారు.

చెక్కుల పంపిణీ

నాగిరెడ్డిపేట: మండల కేంద్రం గోపాల్‌పేటలో లబ్ధిదారులకు బీఆర్ఎస్ నాయకులు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఏఎంసీ చైర్మన్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

పెద్దకొడప్‌గల్: గర్భిణులు మంచి పౌష్టకాహారం తీసుకోవాలని డాక్టర్ ఉమాకాంత్ సూచించారు. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో మంళవారం అమ్మ ఒడి కార్యక్రమం నిర్వహించి గర్భిణులకు వైద్య పరీక్షలు చేసి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

కురుమ చైతన్య సమితి క్యాలెండర్ ఆవిష్కరణ

భిక్కనూరు: కురుమ చైతన్య సమితి ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్‌ను ఆ సంఘం నేతలు మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో కురుమ సంఘం జిల్లా కో ఆర్డినేటర్ ఎర్రోళ్ల స్వామి, గ్రామశాఖ అధ్యక్షుడు చెట్కూరి భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

65,474 మందికి కంటి పరీక్షలు

కామారెడ్డి టౌన్: కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఇప్పటి వరకు 65,474 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 12,508 మందికి కంటి అద్దాలను పంపిణి చేశారు. మంగళవారం 5,867 మందికి కంటి పరీక్షలు చేశారు.

పక్షులను గుర్తించడం అభినందనీయం

బీబీపేట: అటవీశాఖ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా కవ్వాల్ టైగర్‌జోన్‌లోని జన్నారం అటవీ డివిజన్‌లో నిర్వహించిన పక్షులను కెమెరాల్లో బంధించే పోటీల్లో ప్రతిభ చూపిన మాందాపూర్ పాఠశాల విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా 415 పక్షుల రకాల్లో విద్యార్థులు వంద పక్షులను గుర్తించి వాటి పేర్లను గుర్తించారని టీచర్లు తెలిపారు.

బీబీపేట: సైన్స్‌ఫెయిర్, సోషల్ టాలెంట్ టెస్టులలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ, రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థినులు సంకీర్తన, శ్రీనిధి, శివనందిని, సాహితీలను జెడ్పీ వైస్ చైర్మెన్ ప్రేమ్‌కుమార్ సన్మానించి రూ. 5 వేల నగదు బహుమతి అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజు, శ్రీనివాస్, దీపక్, స్వామి, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.



